మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

సోమవారం 21 అక్టోబరు 2024 పేజీలు 8

- రాయల్టీ కట్టకుండా కోట్లల్లో పన్ను ఎగవేత...?
- ఓవర్ లోడ్ టిప్పర్‌ను ఆపి మందలించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి...!
- ఓవర్ లోడింగ్ వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయంటు హెచ్చరిక...!
- అధికారులు స్పందించకుంటే కఠిన చర్యలు తప్పవు .. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి
- అయినా కూడా స్పందించని మైనింగ్, ఆర్టీఏ అధికారులు...?
- మొబైల్ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి టిప్పర్ ఆగడాలు అరికట్టాలని ప్రజల విజ్ఞప్తి

## కంకర టిప్పర్ల ఓవర్‌లోడు
# దౌర్జన్యాన్ని అరికట్టాలి

**బాలానగర్ మేజర్ న్యూస్ :** రోజు రోజుకు పెట్రేగిపోతున్న కంకర టిప్పర్ల దౌర్జన్యాలను అరికట్టాలని, ప్రభుత్వానికి భారీగా పన్ను ఎగవేత చేస్తున్న? క్రషర్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండలంలోని గౌతపూర్, అప్పాజీపల్లి, బోడగుట్ట తండా, గ్రామ పంచాయతీలలో గత పది సంవత్సరాల క్రితమే కంకర పరిశ్రమలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ పరిశ్రమలకు ప్రతిరోజు 150 నుండి 200 వరకు ! కు పైగా టిప్పర్ల కంకర, రోబో సాండ్, డస్ట్ ఇతర ప్రాంతాలకు తరలిస్తుంటారు. ఈ క్రమంలో కంకర పరిశ్రమ యజమానులు టిప్పర్ వాహనాల యజమానులు కుమ్మక్కై ? అత్యధికంగా కంకరలోడును నింపుకొని షాద్‌నగర్, శంషాబాద్, హైదరాబాద్, జడ్చర్ల, మహబూబ్‌నగర్ తదితర ప్రాంతాలకు తరలిస్తుంటారు. దీంతో మండలంలోని రోడ్లు గుంతల మయంగా మారుతున్నాయి. రోడ్లు గుంతల మయంగా మారడానికి ప్రధాన కారణం పరిమితికి మించి కంకర నింపుకొని టిప్పర్లు ప్రయాణం చేయడమే ప్రధాన కారణం. అయితే ఈ క్రమంలో ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీ, వేబిల్లులు పూర్తిగా ఎగవేస్తున్నారు అనేది ప్రధానమైన ఆరోపణలు వున్నాయి ఉదా హరణకు 100 టిప్పర్ల కంకరను తరలిస్తే కేవలం పది టిప్పర్లకే, అది కూడా కేవలం 12 టన్నుల వరకే వే బిల్లులు, రాయల్టీలు చెల్లిస్తున్నారన్న ? విమర్శలు ఉన్నాయి. మిగతా మొత్తం జీరో దందాగా కొనసాగుతుందని ! పలువురు బాహాటంగానే ఆరోపిస్తున్నారు.









***ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మందలించినా మారని తీరు..!***

ఓవర్ లోడ్ కంకర తరలింపు ద్వారా రోడ్లు దెబ్బతింటున్నాయి అంటూ ఇటీవల స్థానిక శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఓ టిప్పర్ ను ఆపి డ్రైవర్ ను మందలించారు ! బాలానగర్ మండల కేంద్రం నుంచి చిన్నరేవెల్లి, పెద్దరే వెల్లి, తిరుమలగిరి మీదుగా జడ్చర్ల వరకు 56 కోట్ల రూపాయలతో డబుల్ బీటీ రోడ్డు మంజూరు చేయించారు. ఇటీవల పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. అయితే ఈ కంకర టిప్పర్ల వలన రోడ్డు ఎంత నాణ్యతగా వేసినప్పటికీ గుంతల మయంగా మారుతుంది. సంబంధిత జిల్లా మైనింగ్ అధికారులు, ఆర్టీఏ అధికారులు మొక్కుబడిగా తనిఖీలు నిర్వహిస్తున్నారు ? నెలసరి మామూళ్లకు అలవాటు పడ్డారని? ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. మొబైల్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి ఈ అక్రమ రవాణా దందాను

మిగతా 2లో

# మాయ మాటలు నమ్మొద్దు
## - జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జి మధుసూదన్ రెడ్డి



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** నిరుద్యోగులని గత ప్రభుత్వం వంచించడం జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి బాసటగా నిలుస్తుంటే ప్రతిప్రతిపక్ష నాయకులు ఓర్వలేక పోతున్నారని మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి విమర్శించారు ఆదివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమాచారం ఆయన మాట్లాడుతూ గతంలో ఆర్థిక నేరాలకు పాల్పడిన నేరగాళ్లు ప్రస్తుతం సీయం రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వాన్ని నడుపుతుంటే చూసి జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ ఫిబ్రవరి లో గ్రూప్ 1 నోటిఫికేషన్ వేసి ప్రిలిమినరీ ను కూడా విజయవంతంగా నిర్వహించామని అన్నారు. దీంతో 31వేల మంది మెయిన్స్ కు అర్హులయ్యారు అన్నారు. నేటి నుండి మెయిన్స్ ఎక్సామ్స్ కూడా నిర్వహించ బోతున్నమని తెలిపారు. డియస్సి 56 రోజుల్లోపే పూర్తి చేసి 11వేల మందికి టీచర్ పోస్టింగ్ లు ఇచ్చి రికార్డు సృష్టించామమని గుర్తు చేశారు. గ్రూప్ – 1 కూడా ఎక్కడ విజయవంతంగా పూర్తి చేస్తామో అనే భయంతో ఈ పరీక్షను వాయిదా వేయించాలని కేటీఆర్ లాంటి వారు కొంతమంది భాజపా నాయకులు అభ్యర్తుల్ని రెచ్చ గొట్టాలని చూస్తున్నారు అని వారి మాయమాటలకు ఆకర్షితులై అవాంచనీయ ఘటనలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. సన్నలకు 500 బొనస్ కూడా ఇవ్వబోతున్నామని ఇప్పటికే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాం అని తెలిపారు. వడ్లను కొన్న 48గంటలలోపే రైతుల అకౌంట్లలో డబ్బులు జమ చేస్తామని తెలిపారు. మాది రైతు ప్రభుత్వం అని రైతు భీమా,పంట భీమా ప్రక్రియ కూడా పూర్తి చేస్తామన్నారు. కేంద్రమంత్రి హెూదాలో ఉండి బండి సంజయ్ జీవో29 ను బూచిగా చూపించి ప్రభుత్వంపై బట్ట కాల్చి మీద వేయాలని చూస్తున్నారు అలాంటి వారి పట్ల యువత జాగ్రత్త గా అప్రమత్తత వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. కచ్చితంగా సీయం రేవంత్ రాష్ట్రంలో యువతకు పుష్కలంగా ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ బుడా చైర్మన్ లక్ష్మణ్ ఎన్‌పి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# రైతు భరోసా ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి

- రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి
- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ నెలలుగా రైతు భరోసా పై ఆశలు పెట్టుకున్న రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చేయి చూపిందని అన్నారు. ఆరుగాలం కష్టపడుతున్న రైతన్నకు నేటికీ రైతు భరోసా ఇవ్వకపోవడం అత్యంత దుర్మార్గం. రైతు భరోసా విధి విధానాలతో రైతుబంధు పథకాన్ని శాశ్వతంగా ఎత్తగొట్టే కుట్రలు చేస్తుందని అని విమర్శించారు. వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులను జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజుల ఆశిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ గౌడ్, శ్రీనివాస్ గుప్తా, జుట్ల శంకర్, పసుల విష్ణువర్ధన్ రెడ్డి, మాగనూరు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తా

## - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు ప్రతి పేద వాడికి అందాలి
## - నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రతి వ్యక్తికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అందజేయల్లన్నదే తన ఉద్దేశమని, ప్రతి వ్యక్తిని ఆర్థికంగా అభివృద్ధి పరిచాలన్నదే తన లక్ష్యమని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, స్థానిక శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, నాగర్ కర్నూలు జిల్లా అదనపు కలెక్టర్లు సీతారామారావు దేవ సహాయం , గద్వాల అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల అధికారులు, బ్యాంక్ అధికారులతో ఈనెల 22వ తేదీన నాగర్ కర్నూల్ పట్టణంలో చేపట్టనున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల అవగాహన సదస్సుపై నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అనేక రకాల పథకాలను ప్రజలకు నిరుద్యోగ యువతీ యువకులకు చేరువ చేసే దిశగా జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు తెలియజేశారు. ఈనెల 22వ తేదీన నాగర్ కర్నూలు పట్టణంలోని తేజా కన్వెన్షన్ హాల్ నందు ఉదయం 10 గంటలకు నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ మరియు ఎం ఎస్ ఎం ఈ,వివిధ బ్యాంకులకు సంబంధించిన ఉన్నతాధికారులు ప్రభుత్వాలు అందించే పలు పథకాలకు సంబంధించిన రుణాల మంజూరి, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు లాంటి విషయాలను వివరిస్తారని తెలియజేశారు. నాగర్‌కర్నూల్‌లో నిర్వహించే అవగాహన సదస్సు ఒక మోడల్ సదస్సుల ఉంటుందని ఎంపీ తెలిపారు. ప్రజలు తమకు అనుకూలమైన రుణాలను పొందడం తోపాటు అవసరమైన వారికి రుణాల మంజూరుతో పాటు బ్యాంకుల గ్యారెంటీని అందించేలా కార్యక్రమం ఉంటుందని ఎంపీ తెలిపారు. ముఖ్యంగా నాగర్కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని యువతి యువకులు వ్యాపారవేత్తలుగా మారే అవకాశాలను తెలియజేస్తారని సూచించారు. నాగర్‌కర్నూల్



మిగతా 2లో

## నేటి యువత కు ఆదర్శం క్లాస్ మెంట్ కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చిన క్లాస్ మెంట్స్ - 1991-92 బ్యాచ్ జడ్పి హై స్కూల్ మిడ్జిల్



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రం లో వాడ్యాల గ్రామానికి చెందిన బొర్ర కృష్ణయ్య రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందారు. విషయం తెలుసుకున్న బాల్య (స్నే హితులు) క్లాస్ మెంట్స్ కృష్ణ కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి కన్నీరు పెట్టుకున్నారు.మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బొర్ర కృష్ణ కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్దేశ్యం తో కుటుంబ సభ్యులకు రూ.50,000/- ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బొర్ర కృష్ణయ్య క్లాస్ మెంట్స్ గంజి శేఖర్,ప్రతాప్ రెడ్డి నరేందర్ మూర్తి, సంపత్ కుమార్, యం.డి ఉస్మాన్, గడ్డల విజయ్ కుమార్, ఎడ్ల శంకర్, ఖలీల్,మున్ననూర్ లక్ష్మయ్య ,బుచ్చిరెడ్డి, సిరాజుద్దీన్ జనార్దన్ చారి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పాలమూరు వాసికి డాక్టరేట్ పట్టా



**పాలమూరు మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్‌కు చెందిన ఉపాధ్యాయులు ఏ.ప్రవీణ్ కుమార్ గౌడ్ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో హిందీ విభాగంలో డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఆయన మిథి లేశ్వర్ కా సమగ్ర సాహిత్య: ఏక్ అనశీలన్ అనే అంశంపై జరిపిన పరిశోధన గాను డాక్టరేట్ పట్టాను ప్రధానం చేసినట్లు ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల అధికారులు పేర్కొన్నారు. డాక్టర్ పట్టా పొందిన ఏ.ప్రవీణ్ కుమార్ గౌడ్ ప్రస్తుతం నవాబ్ పేట మండలం లింగంపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం, బంధుమిత్రులు అభినందించారు.

## ముడా చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవీందర్ రెడ్డి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మహబూబ్‌నగర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(ముడా)చైర్మన్‌గా మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు లక్ష్మణ్ యాదవ్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఈమేరకు నిన్న ఆదివారం డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవీందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలి ఎమ్మెల్సీ ఏవీయన్ రెడ్డికి తపస్ జిల్లా శాఖ వినతి



**నారాయణపేటప్రతినిధి మేజర్ న్యూస్:** ఎన్నో సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ ఉత్తమ సేవలందిస్తున్న కేజీబీవీ ఉపాధ్యా యులందరికీ మినిమం టైం స్కేల్ ఇప్పించి వారిని రెగ్యులర్ ఉపా ధ్యాయులుగా క్రమబద్ధీకరించ డానికి కృషి చేయాలని ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు ఏవీయన్ రెడ్డికి నారాయణపేట జిల్లా తపస్ శాఖ పక్షాన ఆదివారం వినతిపత్రం సమర్పించారు. హైదరాబాదులో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులుషేర్ కృష్ణారెడ్డి నరసింహ ఎమ్మెల్సీని కలిసికేజీబీవీలకు కేర్ టేకర్లను నియమించాలని,పిఈటి,ఏఎన్ఎంల వేతనాల వ్యత్యాసాన్ని సవరించాలని, ఆర్ఎంఎస్‌లో పనిచేస్తున్నఉద్యోగులందరినీ పూర్తి సమయం ఉద్యోగులుగా నియమించాలని కోరారు. అసలే పని ఒత్తిడిలో ఇబ్బంది పడుతున్న ఎస్ ఓ లకు అదనంగా ఆదర్శ పాఠశాలల బాధ్యతలు అప్పగించడం సరికాదని కోరారు.దీనిపై ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని కోరారు.

# కరివేన ప్రాజెక్టు తక్షణమే పూర్తి చేయాలి : సిపిఎం



**పాలమూరు మేజర్ న్యూస్ :** పెండింగ్లో ఉన్న కరివేనా ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు డిమాండ్ చేశారు. భూత్పూర్ మండల కేంద్రంలో ఆదివారం జరిగిన సిపిఎం భూత్పూర్ మండల ప్రథమ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మిక, కష్టజీవులు, రైతులు వ్యవసాయ కూలీలు, వృ త్తిదారులు సమస్యల పరిష్కారం కోసం సిపిఐఎం నిరంతరం పనిచేస్తుందన్నారు. అధికారులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఎన్నో ప్రజా సమస్యలు పరిష్కరించిందన్నారు. రైతుల రుణమాఫీ 2 లక్షల తక్షణమే ప్రకటించాలని, రైతులకు రైతుబంధు విడుదలచేయాలని, ఇందిరమ్మ ఇండ్లు వంటి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. హైవే రోడ్డ్ వెంట ఇండ్లు పంట పొలాలు పోతున్నవారికి నష్టపరిహారం ఇచ్చిన తర్వాతనే పనులు చేపట్టాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం కోసం ప్రభుత్వాలపై ఒత్తిడి కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.కార్మికులకు 26,000 కనీస వేతనం అమలు చేయాలని, హైవేపై నష్టపోతున్న ఇండ్లు భూములకు నష్టపరిహారం చెల్లించాలని, కర్వేన ప్రాజెక్టను యుద్ధ ప్రాతిపదిగా పూర్తి చేయాలని, పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ ,బోనస్ గ్రాట్యూటి తో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ,పిఎఫ్ ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానించారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శిగా శ్రీశైలం, కమిటీ సభ్యులుగా బాలరాజు, వెంకట్ రాములుతో పాటు 8 మందితో నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కిళ్ళే గోపాల్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ కురుమూర్తి, సభ్యులు పాల్గొన్నారు

## మాలల ఆత్మ గౌరవ సభకు తరలి రండి : ఆత్మ గౌరవ సభ వాల్ పోస్టర్ విడుదల



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** ఈ రోజు అమ్రాబాద్ మండల పరిధిలోని మాధవాణీ పల్లి బి కే తిరుమలాపూర్ లక్ష్మాపూర్ వంగురోనిపల్లి కొత్తపల్లి మల్కమామిడి వెంకటేశ్వర్ల భావి తుర్కపల్లి మన్ననూర్ తదితర గ్రామాలలో పర్యటించి ఈనెల 27న నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో జెడ్పీ గ్రౌండ్లో మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించే మాలల ఆత్మగౌరవ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర నేతలు.కుంద మల్లి కార్జున్, కల్ములనాసరయ్య,మధ్యల దివాకర్ మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో ప్రతి ఇంటి నుంచి ప్రతి గ్రామం నుంచి మాలలు తరలివచ్చి ఉద్యమాన్ని ఉధృతం చేయాలని ఎస్సీ వర్గీకరణ జరిగితే మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. మాలలంతా రాజకీయాల కు అతీతంగా తరలి వచ్చి బహిరంగ సభ లను విజయవంతం చేయాలని అన్నారు. ఈ బహిరంగ సభకు రాష్ట్రంలో ఉన్న మాల ప్రజా ప్రతినిధులతో పాటు మాల మేధావులతో పాటు నాగర్కర్నూలు ఎంపీమల్లురవి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కూడా పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, యశ్వంత్, బాబు,అరుణ్, రంజిత్, గోవర్ధన్, అంజి, కృష్ణ, కేశవులు భీమయ్య, అంబ నారాయణ, చంద్రమౌళి, రాగున వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## రుణమాఫీ పేరుతో వడ్డీలకి వడ్డీలు వసూలు చేసి రైతులను నిలువునా ముంచింది బిఆర్ఎస్ పార్టీ

### - కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి



**కొత్తకోట మేజర్ న్యూస్ :** కెసిఆర్ ప్రభుత్వం పదేళ్ల పాలనా కాలంలో చిన్న సనకారు రైతులకు అందవలన పంట పెట్టుబడిని.. బీడు భూములు వంటి వందల ఎకరాలు రియల్ ఎస్టేట్ పేరుతో కోట్ల రూపాయల సొమ్మును దోచుకుంది బిఆర్ఎస్ నాయకులని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ నాయకులు రైతు భరోసా రుణమాఫీపై చేస్తున్న నిరసనలను ఉద్దేశించి ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం రెండుసార్లు ఎన్నికల ముందు బూటకపు మాటలతో లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పి పది సంవత్సరాలైనా రుణమాఫీ చేయలేక చేతులెత్తేసి వాయిదాల పద్ధతిలో మాఫీ చేసి వడ్డీలకు వడ్డీలు వసూలు చేసి రైతుల నడ్డివిడిచిన విమర్శలు చేయడం విడ్డూరంగా వుందన్నారు. పదేళ్ల కాలంలో రైతుల ఆగ్రహానికి గురై నమ్మకని పోగొట్టుకున్న బిఆర్ఎస్ పార్టీ నిరసనలు చేసినంత మాత్రాన రైతులు నమ్మడానికి సిద్ధంగా లేరని ఎద్దేవ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిజమైన పంట సాగు చేస్తున్న భూములకే రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం కోసం జాప్యం జరుగుతుందన్నారు. రైతుబంధు పేరుతో బురద జల్లి రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తే సాధ్యం కాదని నిజమైన రైతులకు రైతు భరోసా ఇవ్వడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అధికారం పోయిందని ప్రతిపక్ష పార్టీ నేతలు సోయ లేకుండా చిల్లర రాజకీయలు చేస్తూ మాట్లాడడం సరికాదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జెసిపి రాములు సాగర్, రాములు యాదవ్ పాల్గొన్నారు.

## గద్వాలలో జరిగే సిపిఎం జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయండి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి



**ఐజ మేజర్ న్యూస్** ఐజ మండల కేంద్రంలో ఆదివారం జరిగిన సిపిఎం శాఖ నాయకుల సద్దస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన జోగులాంబ గద్వాల జిల్లా సిపిఎం మూడవ మహాసభలు ఈనెల 25, 26 తేదీలలో గద్వాల పట్టణంలోని అనంత కన్వెన్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు ఈ మహాసభలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జాన్ వెస్లీ కామ్రేడ్, టి సాగర్ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్, రమణ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. మహాసభలో గడిచిన మూడు సంవత్సరాల కాలంలో జిల్లాలో సిపిఎం చేసిన పోరాటాలు అనుభవాలు సమీక్షించుకొని భవిష్యత్తులో జిల్లాలో సిపిఎం పార్టీ చేయబోయే కార్యక్రమాలపై తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని సిపిఎం పార్టీ సభ్యులు హాజరై మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అయిజ లో జరిగిన శాఖ మహాసభలలో మొదటి శాఖ కార్యదర్శిగా బి ఈశ్వర్, రెండవ శాఖ కార్యదర్శిగా ఏకే వీరేష్ లను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నట్లు తెలిపారు. శాఖ మహాసభల ప్రారంభానికి ముందు జెండావిష్కరణ చేశారు. మహాసభ అనంతరం జిల్లా మహాసభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అయిజ శాఖ మహాసభలో ఈశ్వర్, సవారి, పెద్ద రాముడు, మద్దిలేటి, నాగరాజు, యు. వీరేష్, కె. వీరేష్, ఏ కే. వీరేష్, తిరుమలేష్ తదితరులు ఉన్నారు.

## క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు



**మక్తల్ మేజర్ న్యూస్** తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి .మల్లారెడ్డి, బి. విజయ కాంతారావు ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ లో నారాయణపేట జిల్లా స్థాయి రోడ్డు స్పీడ్ సైకలింగ్ పోటీలను జిల్లా అధ్యక్షుడు తాన్ సింగ్, ప్రధాన కార్యదర్శి బి.గోపాలం జెండా ఊపి సైకిల్ పోటీలను ప్రారంభించారు.ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుండి 250 మంది బాల బాలికలు పాల్గొనగా ,వారికి పది కిలోమీటర్ల రోడ్డు స్పీడ్ సైకిల్ పోటీలను 18 సంవత్సరాల లోపు, 16 సంవత్సరాలలోపు, 14 సంవత్సరాలలోపు బాల బాలికలు పోటీలు నిర్వహించారు. బి.గోపాలం మాట్లాడుతూ... ఈ పోటీలలో గెలుపొందిన విజేతలను వచ్చేనెల 4 నుండి 6 వరకు జనగామ జిల్లా కేంద్రంలో జరుగు రాష్ట్ర స్థాయి బాలబాలికల సైకిల్ పోటీలకు పంపుతామని ఆయన తెలుపుతూ, క్రీడల వలన చాలా లాభాలు ఉన్నాయని, రెండు శాతం స్పోర్ట్స్ కొటలో ఉద్యోగాలు లభిస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి ,పి ఈటిలు అమ్రేష్,దామోదర్, రమేష్, సౌమ్య ,రేణుక ,పుష్పలత, ప్రసన్నకుమారి, మీనా కుమారి, స్వరూప, వేదవతి, శ్రీలత,బాల బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంటింటా బీజేపీ సభ్యత కార్యక్రమం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం పోలికే పాడు గ్రామంలో బిజెపి పార్టీ ప్రవీణ్ కుమార్ గౌడ్ ఆనంద్ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి ఇంటింటా సభ్యత కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సభ్యత్వ కోఆర్డినేటర్ లోకనాథ్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి హాజరయ్యారు. వనపర్తి జిల్లాలో బిజెపిపార్టీకి అపూర్వ స్పందన ఉందని మండలంలో పెద్ద ఎత్తున సభ్యత నమోదు కార్యక్రమం జరుగుతుందని వివరించారు యువకులు మహిళలు రైతులు మొ గ్గ చూపుతున్నారని తెలిపారు నరేంద్ర మోడీ పరిపాలన సుభిక్షంగా సురక్షితంగా దేశ అభ్యున్నతి కోసం పనిచేస్తున్నారని తెలియపరిచారు రెండు లక్షల రూపాయలు ఏకకాలంలో మాఫీ చేస్తామని ఇంతవరకు చేయలేదని వెంటనే రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు రాకాసి అరవింద్ రెడ్డి తదితరులున్నారు

## బీటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేకు వినతి



**వెల్దండ. మేజర్ న్యూస్.** బైరాపూర్ కలకొండ. బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆదివారం బైరాపూర్ గ్రామస్తులు. హైదరాబాదులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో కలిసి వినతిపత్రం అందజేచేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. బైరాపూర్ నుండి. కలకొండ. మీదుగా ఆమనగల్లు. హైదరాబాద్ కు పోయే. ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుందని అదేవిధంగా ఇట్టి రోడ్డుపై గతంలో కంకర పట్టి వదిలేయడంతో చాలామంది. వాహనదారులు బాటసారిలు ప్రమాదాలు సంభవిస్తున్నాయని. వెంటనే బీటీ రోడ్డు వెయ్యాలని గ్రామస్తులు వినతి పత్రంలో వివరించారు. దీనికి ఎమ్మెల్యే నారాయణరెడ్డి సానుకూలంగా స్పందించి తొందర్లోనే బీటీ రోడ్డు నిర్మాణం చేపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో. గ్రామస్తులు గొలుసుం రాములమ్మ. చంద్రమ. ఎల్లమ్మ. నరసింహ. గిరి ప్రసాద్. సత్యం. రవి. కోటయ్య. మహేష్. తదితరులు ఉన్నారు

## మాలల ఆత్మగౌరవ సభ గోడ పత్రిక విడుదల



**వెల్దండ మేజర్న్యూస్.** హలో మాల చలో నాగర్ కర్నూల్ మాలల ఆత్మగౌరవ సభ గోడ పత్రికను ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మండల మాల సంఘం నాయకులు ఆనంద్. ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈనెల 27న జిల్లా కేంద్రంలో జరిగే హలో మాల చలో నాగర్ కర్నూల్ మాలల ఆత్మగౌరవ సభకు అభ్యర్థిగా హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో. మాజీ ఎంపీటీసీ సభ్యులు రాములు. మాల సంఘం నాయకులు. కృపానందం. బాల చెన్నయ్య. పాండు. రాములు. ప్రసాద్. ప్రవీణ్. రవి. శ్రీను. దేవదాస్. సాలయ్య. బాబు. అంజయ్య. కలకొండ రాములు. కేసు మల్ల బాలస్వామి. మాల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి ఎస్.జి.ఎఫ్ లో ప్రతిభ చటాలి
## - ఇండియా చీఫ్ సలాం బిన్ ఉమర్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్రస్థాయిలో ఎస్. జి.ఎఫ్ పోటీల్లో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి.. గ్రామానికి జిల్లాకు మంచి పేరు తీసుకొ రావాలని, అదేవిధంగా జాతీయస్థాయిలో కూడా ఎంపిక కావాలని ఇండియా చీఫ్ సలాం బిన్ ఉమర్, చీఫ్ ఎగ్జామినర్ అంబరీష్, అడ్వైజర్ వెంకటేశ్ లు అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో ఎస్.జి.ఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికలు నిర్వహించారు. ఇందులో గద్వాల ప్రాంతానికి చెందిన డ్రాగన్ షోటో ఖాన్ కరాటే డు స్పోర్ట్స్ విద్యార్థులు మంచి క్రీడా స్ఫూర్తిని కనబరిచి రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యారు. అండర్ 14 ఇయర్స్ 40 కేజీ విభాగంలో ఆకాష్, అండర్ 17 ఇయర్స్ లో విజయ్ 54 కేజీస్ విభాగంలో అసమాన క్రీడను కనబరిచి రాష్ట్రస్థాయికి ఎపికైనట్లు తెలిపారు. వీరికి మంచి మెళకువలు నేర్పిన మాస్టర్ అర్ఫత్ ను అభినందించారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుందాం : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులత్యాగాలనుస్మరించుకుదామని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ప్రజలకు పిలుపునిచ్చారు. అక్టోబర్ 21 నుండి 31వ తేదీ వరకు పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ పోలీస్ ఫ్లాగ్ డేను నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ పోలీస్ ఫ్లాగ్ డేను పురస్కరించుకొని తొలిరోజైన రేపు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించబడు తుందని. ఈ సందర్భంగా జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద వివిధ సంఘటనల్లో నక్సలైట్ల చేతుల్లో అమరులైన పోలీస్ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించడంతో పాటు శోక్ శ్రస్త్ పరేడ్ ను జిల్లా ఆదనపు ఎస్పీ రియాజ్ ఆధ్వర్యంలోఆర్ఐ నరసింహ పరేడ్ కమాండర్ గా నిర్వహించబడుతందని, ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్, జిల్లా పరిధిలోని ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు హాజరయి అమరవీరులకు నివాళులు అర్పించడం జరుగుతుందని. అనంతరం పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి సావర్కర్ చౌరస్తా మీదుగా సత్యనారాయణ చౌరస్తా నుండి ఎస్పి కార్యాలయం వరకు పోలీస్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కవాతులో వివిధ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొంటారని తెలిపారు. పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా జిల్లా పరిధిలోని ఔత్సాహిక ఫోటో, వీడియో గ్రాఫర్లకు షార్ట్ ఫిలిం, ఫోటోగ్రఫీ కాంపిటీషన్ నిర్వహించడం జరుగుతుందని, రక్తదాన శిబిరాలు, విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, పోలీసులకు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వీటితో పాటు జిల్లా పోలీస్ కళాబృందం సభ్యులచే వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక ప్రత్యేక పదర్శనలు నిర్వహిస్తారని. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల్లో ప్రజలు,యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయి పోలీస్ అమరవీరుల కుటుంబాలకు బాసటగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా ఆదివారం పోలీసులు రిహార్సల్ నిర్వహించారు.

## హిందువులపై దాడికి నిరసనగా హిందు వాహిని ఆధ్వర్యంలో ర్యాలీ



**కొత్తకోట మేజర్ న్యూస్:** సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయంలో జరిగిన ఘటనకు నిరసనగా కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని చౌరస్తాలో హిందూ వాహిని ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. ముత్యాలమ్మ విగ్రహం ధ్వంసం చేసిన నిందితున్ని పోలీసులు ఏం చేయలేక శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న హిందువులపై పోలీసులు అమానుష దాడిని ఖండిస్తూ హిందూ సంఘాల నాయకులు ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ అన్ని మతా సాంప్రదాయాలను పద్ధతులను పరిరక్షించవల సిన ప్రభుత్వాలు, ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు, కొన్ని మతాలకి కొమ్ము కాస్తూ హిందూ సోదర సోదరీమణులపై పోలీసుల దాడి లాఠీ ఛార్జ్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భారతీయ హిందూ సాంప్రదాయంలో హిందువులు దేవీ నవరాత్రులలో అతి పవిత్రంగా పూజించే అమ్మవారి విగ్రహాలను హైదరాబాద్ పట్టణంలోని ఆలయాల్లో విగ్రహాలను నిర్వీర్యం చేయడం సరికాదని.. ఇది మతసామరస్యాన్ని దెబ్బతీయడానికి కుట్రపూరిత చర్యగా పేర్కొన్నారు. హైదరాబాద్లోని సంతోష్ నగర్, రక్షపురం, నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో దుర్గామాత విగ్రహం, సికింద్రాబాద్లోని కుమ్మరిగూడ ముత్యాలమ్మ విగ్రహాలను మరో మతస్తులు వంశం చేశారన్నారు. దుండగులను పట్టుకొని శిక్షించవలసిన ప్రభుత్వం అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వివరించడం సరికాదన్నారు. హిందువుల సహనాన్ని చేతకానితనంగా భావిస్తే ఊరుకునేది లేదని.. పూరితమైన దాడుల వెనుక ఉన్నది ఎవరో తెలుసుకొని శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందు వాహిని జిల్లా నాయకులు శ్రీకాంత్ యాదవ్. ప్రహ్లాద్ నవీన్ కుమార్, రాఘవేంద్ర రెడ్డి, అంజి, శ్రీశైలం యాదవ్, హిందూ వాహిని పట్టణ నాయకులు, రాజు యాదవ్ మనోజ్ కుమార్, గౌతమ్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, శివ ప్రసాద్, తరుణ్, మన్నెపు రెడ్డి. జగదీష్ యాదవ్. రవి కుమార్ హరి కుమార్., రాఘవేంద్ర గౌడ్ ,సాయి, శివ సాయి, రవి కుమార్ శ్రీకాంత్ కిట్టు, అయ్యప్ప సేవా సమితి గోపి స్వామి, నాగరాజు అశోక్ రాజు, మాధవ రెడ్డి అమరేందర్ రెడ్డి చీర్ల నరసింహ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా రాజన్న మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నిక



**అమరచింత, మేజర్ న్యూస్:** కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా కే. రాజన్న మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం అమరచింత మండల కేంద్రంలో మళ్లీ మూడోసారి ఎన్నికైన కే. రాజన్న మాట్లాడుతూ చెరుకు రైతుల సమస్యలపై గత 15 ఏళ్లుగా ఉద్యమాలు చేస్తూ కృష్ణవేణి చెరుకు రైతు సంఘాన్ని బలోపేతం చేస్తున్నామని తెలిపారు. రైతులు పండించిన చెరుకు కు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేస్తూ పోరాటం చేసి పరిష్కారం కై కృషి చేశామని ఆయన తెలిపారు. శనివారం కొత్త కోటలో జరిగిన ఉమ్మడి జిల్లా చెరుకు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ముఖ్య సలహాదారుడు సిహెచ్ రామచందర్ సమక్షంలో కమిటీని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా కే. రాజన్న, ఉపాధ్యక్షులుగా వాసారెడ్డి, ఎం. వెంకటేశ్వర్ రెడ్డి (కడుమూరు), సంజీవరెడ్డి (కొత్తపల్లి), ప్రధాన కార్యదర్శిగా జి. రవి (మస్తీపూర్), సహకార దర్శులుగా జి. శివుడు (పెబ్బేరు), కే. నారాయణ (సింగంపేట), రాజశేఖర్ రెడ్డి (మూలమల్ల), కోశాధికారిగా చంద్రసేనారెడ్డి (మస్తీపూర్) ముఖ్య సలహాదారులుగా సిహెచ్ రామచందర్, కే నరసింహ, ఆంజనేయులు, వెంకటేశ్వర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులుగా నాగేంద్రం, శాలిమియా, రంగారెడ్డి, వీరన్న, బి. రాజు, వెంకటేశ్వర గౌడ్, భగవంతు రెడ్డి, మహేంద్ర చారి, అరుణ్ కుమార్, తిరుపతయ్య, రవీందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, పి. రవి, జీ. రవి, ధనుంజయ, రామకృష్ణారెడ్డి, యుగంధర్ రెడ్డి, నంగి శ్రీకాంత్, వెంకటేష్ చారిలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## తెలంగాణలో రజాకార్ల పరిపాలన కొనసాగుతోంది

### - లాఠీచార్జ్ చేసిన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలి - బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు



**నారాయణపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో రజాకార్ల పరిపాలన కొనసాగుతోందని నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ దేవి దేవతలకు రక్షణ కరువైపోయిందని అన్నారు. తమ ఆరాధ్య దైవానికి జరిగిన అపరాధాన్ని నిరసిస్తూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుంటే పోలీసులు అత్యంత పాశు వికంగావ్యవహరించడం అప్రజాస్వామీకమని అన్నారు. ముత్యాలమ్మ తల్లి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలని శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న బజరంగ్దళ్ కార్యకర్తలపై లాఠీచార్జి చేయడం అత్యంత హేయమన్నారు. ఉగ్రవాదులను పట్టుకోవడంలో విఫలమైన పోలీసులు తమవైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు హిందువులపై దాడులు చేయడం వారి అసమర్థతకు నిదర్శనమని మండిపడ్డారు. భాగ్యనగరంలో హిందువుల మనోభావాలు గాయపరుస్తూ వరుసగా దేవాలయాలపై దాడులు జరుగుతుంటే అరికట్టాల్సిన పోలీసులు ఉగ్రవాదులకు మద్దతు ఇచ్చే విధంగా వ్యవహరించడం అలవాటుగా మారిందని అన్నారు. దాడికి పాల్పడ్డ టెర్రరిస్టులను మతిస్థిమితం లేని వారిగా చిత్రీకరించి, దాడులను మరింత ప్రేరేపించే విధంగా వ్యవహరించడం వల్లే వరుస ఘటనలు చోటు చేసుకుంటున్నాయనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. ముత్యాలమ్మ తల్లి విగ్రహ ధ్వంసానికి పాల్పడిన ప్రధాన సూ త్రధారి అయినటువంటి ఉగ్రవాది ముజఫర్ జామను పట్టుకోవడంలో విఫలమైనటువంటి పోలీసులు హిందువుల సహనాన్ని పరీక్షించే విధంగా వ్యవహరించడం దుర్మార్గమని అన్నారు. హిందూ వ్యతిరేక కార్యకలాపాలు శిక్షణ పొందిన వాళ్ల పైన ఎటువంటి చర్యలు తీసుకోకుండా, భక్తులపై లాఠీచేసిచార్జిహిందువులనుభయభ్రాంతులకు గురిచేయడం గర్హనీయ మన్నారు. పోలీసులు తమ శక్తిని ఉపయోగించి ఉగ్రవాద శిక్షణ పొందిన 150 మందిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు ఒక్కరిని కూడా అరెస్టు చేయకపోవడం పోలీసుల పనితనానికి అసమర్థతకు నిదర్శనం అని ఎద్దేవా చేశారు. లాఠి,తూటాలతో భయభ్రాంతులకు గురి చేస్తామంటే హిందూ సమాజం చూస్తూ ఊరుకోదు అని హెచ్చరించారు.

## పోలీస్ మొదటి డ్యూటీ మీట్‌లో సిల్వర్ మెడల్స్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** రాజ బహుదూర్ వెంకట్రాంరెడ్డి పోలీస్ అకాడమీ లో జరిగినటువంటి తెలంగాణ పోలీస్ మొదటి డ్యూటీ మీట్‌లో జోగులాంబజోన్ తరఫున నారాయణపేటకు చెందినటు వంటి చంద్రశేఖర్ గౌడ్, ఆంజనేయులు బాంబు స్క్వాడ్ సిబ్బంది యాంటీ సబ్టెక్ చెక్ రూమ్ సెర్చ్ నందు సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని చౌరస్తాలో డ్యూటీ చేస్తున్న ఇటిక్యాల పోలీసులకు అక్రమంగా కృష్ణా నది నుండి ఇసుక వేరే ప్రాంతాలకు తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని పర్మిషన్ల గురించి ఆరా తీయగా ఎలాంటి పర్మిషన్లు లేకపోవడంతో అట్టి ట్రాక్టర్లను పోలీస్ స్టేషనుకు తరలించి ఇటిక్యాల ఎస్ఐ వెంకటేశ్వర్లు డ్రైవర్ల పై మరియు ఓనర్లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఉద్యమకారునికి దక్కిన గౌరవం

### - విద్యా కమిషన్ సభ్యుడుగా చారకొండ వెంకటేష్ నియామకంపై సింగిల్ విండో చైర్మన్ గురువయ్య గౌడ్ హర్షం



**చారకొండ, మేజర్ న్యూస్** తెలంగాణ ఉద్యమకారుడు , పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారకొండ వెంకటేష్ ను ప్రభుత్వం విద్యా కమిషనర్ సభ్యులుగా నియామకం చేయడం హర్షణీయమని చారకొండ సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టి ఉస్మానియా యూనివర్సిటీ చదువుకుంటూ ఉన్నత చదువులు చదివి అంచెలు అంచెలుగా ఎదిగి తెలంగాణ సాధన కోసం అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. పేద విద్యార్థుల కష్టాలు తెలిసిన చారకొండ వెంకటేష్ కు విద్యాశాఖలోనే సముచిక స్థానం కల్పించడం సంతోషకరమన్నారు. విద్యా వ్యవస్థను న్యాయం చేసే విధంగా కృషి చేస్తారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి విద్య కమిషన్ సభ్యుడిగా నియామకం చేయడం ఉద్యమకారునికి దక్కిన గౌరవం అని అన్నారు . ఈ ప్రాంతంలో విద్యా వ్యవస్థ బలోపేతానికి నూతన ఉన్నత విద్యాలయాలు నెలకొల్పడానికి అవకాశం ఉంటుందన్నారు. విద్యావంతుడు చారకొండ వెంకటేష్ కు విద్యా శాఖలో విద్యా కమిషన్ సభ్యుడిగా ప్రకటించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , నాగర్ కర్నూలు ఎంపీ డాక్టర్ మల్లురవి, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ లకు సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరన్న

### - గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ ప్రధానం

### - కాంగ్రెస్ మండల యువజన అధ్యక్షులు పల్లె సురేష్



**కృష్ణ మేజర్ న్యూస్ :** సేవారంగంలో చేసిన సేవకు గుర్తింపుగా అమెరికా గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి ప్రధానం చేయడంతో మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షులు పల్లె సురేష్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారంతమిళనాడులోని పాండిచ్చేరి లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కు అరుదైన డాక్టరేట్ పట్టాను, ప్రశంస పత్రాన్ని అందించి ఘనంగా సత్కరించారని ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే మానవసేవే మాధవసేవ అనిఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా ఆపద్బాంధవుడులా ముందుండి సేవ కార్యక్రమాలు చేస్తున్నారని, 34 సార్లు ఎమ్మెల్యే రక్తదానం చేసి బాధితుల ప్రాణాలు కాపాడారన్ని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలకు గురైన క్షతగాత్రులను స్వయంగా తన వాహనంలో ఆసుపత్రికి తరలించడంతో పాటు ఆర్థిక సాయం అందిస్తూ అండగా నిలుస్తున్నారన్నారు. నియోజకవర్గ పరిధిలో ఎవరు చనిపోయిన అంత్యక్రియలకు ఖర్చులు అందిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని రహదారులపై ఎవరికి ఎలాంటి చిన్న ఆపద కలిగిన వారికి భరోసా కల్పించి చేయుత అందించారన్నారు. అనేక సేవా కార్యక్రమాలు అద్భుతమని కొనియాడారు. ఎమ్మెల్యేకు డాక్టరేట్ ప్రధానం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరిన్ని సేవ పురస్కారాలు ఎమ్మెల్యే అందుకోవాలని ఆకాంక్షించారు

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదు

**కల్వకుర్తి మేజర్ న్యూస్:** అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. ఆదివారం ఎస్సై తెలిపిన వివరాలు పట్టణంలోని ఎల్లికల్ చౌరస్తాలో సుద్ధకల్ గ్రామానికి చెందిన కృష్ణమూర్తి అక్రమంగా ఇసుక తరలించడంతో ట్రాక్టర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ వెల్లడించారు, అనుమతులు లేకుండాఇసుకనుతరలిస్తేకఠినచర్యలుతీసుకుంటామనిఎస్సై హెచ్చరించారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల ఆత్మీయ సమ్మేళనం

- రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి భారీగా తరలివచ్చిన ఏఈవోలు
- సమస్యల సాధన కోసం రాష్ట్రస్థాయి అడ్ హాక్ కమిటీ ఏర్పాటు
- గ్రామస్థాయిలో వ్యవసాయ సహాయకుల సాధనే లక్ష్యంగా కార్యాచరణ ప్రకటన
- డిజిటల్ పంట సర్వే విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలని వినతి



**మాగనూరు మేజర్ న్యూస్ :** వ్యవసాయ శాఖలో ప్రస్తుతం పని చేస్తున్న 2600 మంది వ్యవసాయ విస్తరణ అధికారులలో 2100 మంది 2017, 2018 సంవత్సరాలలో నియమితులై తమ ఏడు సంవత్సరాల సర్వీసులు విజయవంతంగా పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఆదివారం రోజున షామీర్పేట్ మండలం తూముకుంటలో రాష్ట్ర వ్యాప్తంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి ఏఈవోలు భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గత 7 సంవత్సరాలలో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ తరపున అమలు చేసిన వివిధ ప్రతిష్టాత్మక పథకాలను విజయవంతంగా అమలు చేసినట్టు వ్యవసాయ విస్తరణ అధికారులు చర్చించుకున్నారు. గతఏడు సంవత్సరాలకాలంలో క్షేత్రస్థాయిలో ఎదురైన చేదు అనుభవాలను, అలాగే కష్టనష్టాల గురించి చర్చించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖలో ప్రతి 5000 ఎకరాలకు ఒకటి చొప్పున వ్యవసాయ క్లస్టర్లను ఏర్పాటు చేసినట్టు చెబుతున్నప్పటికిని క్షేత్రస్థాయిలో వాస్తవాలు వేరే లా వ్యవసాయ విస్తరణ అధికారులు తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా కూడా ఇలాంటి ఫలితం లేకుండా పోయింది అని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. రానున్న కాలంలో తమ సమస్యల సాధన కోసం పోరాటాన్ని ఉధృతం చేయాలని తీర్మానం చేసి రాష్ట్రస్థాయిలో కార్యాచరణ కొరకు ఒక్క రాష్ట్రస్థాయి అడ్ హాక్ కమిటీని ఈ సందర్భంగా ఏఈఓ లు అందరు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ రాష్ట్ర స్థాయి అడ్ హాక్ కమిటీకి చైర్మన్ గా రాజ్ కుమార్ బాదావత్ , కన్వీనర్లుగా పంజాల రాజు, కల్లేపల్లి పరశురాం, బందేల సుమన్, కళ్యాణి లతోపాటుగా 32 జిల్లాల నుంచి జిల్లా కమిటీ బాధ్యులు కో-కన్వీనర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖలో విస్తరణ అధికారులు తీవ్రమైన నిరాశ నిస్పృహలతో పనిచేస్తున్నట్లుగా తెలిపారు. భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి సూచనల మేరకు భారతదేశంలో వ్యవసాయ విస్తరణ విజయవంతంగా ముందుకు వెళ్లాలంటే గ్రామస్థాయిలో ప్రతి 750 నుండి 1000 మందికి ఒకరి చొప్పున అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఉండాలని కమిటీ సిఫార్సు చేసిందనీ, కానీ దీనికి విరుద్ధంగా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రంలో సుమారుగా 6 నుండి 8 గ్రామాలకు, 7000 నుండి 12,000 మంది రైతులకు ఒక్క ఏఈఓ మాత్రమే ఉన్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సుమారు 600 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి నిర్మించిన రైతు వేదికలు సరేనా యాజమాన్యం చేసే అటెండర్లు లేక అతికొద్ది కాలంలోనే శిథిలావస్థకు చేరుకోనున్నట్లు తెలిపారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం రైతు వేదికలలో సుమారు 5లక్షల రూపాయలు రచించి రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మంగళవారం వ్యవసాయ శాస్త్రవేత్తలకు, రైతులకు మధ్య ముఖాముఖి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అలాగే నిరంతరం రైతు వేదికలలో ఏదో ఒక సభలు సమావేశాలు జరుగుతూ ఉంటాయి. ఈ సభలు సమావేశాలలో సభా స్థలం ఏర్పాటు చేయడం, కుర్చీలు వేయడం, సర్దడం, మొదలు రైతు అధికారులు పరిశుభ్రంగా ఉంచడంలో ఏఈఓ లకు చేదోడు వాదోడుగా ఉండేందుకు అటెండర్లను నియమించకపోవడం వల్ల రైతు వేదికలలో సమావేశాలు నిర్వహించినపుడల్లా ఏఈవోలు తీవ్రమైన అసౌకర్యానికి గురవుతున్నట్లుగా పలుమార్లు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టుగా తెలిపారు. అలాగే గ్రామస్థాయిలో ఎలాంటి సహాయకులు లేకుండా ఎన్నో కష్టాలకోర్చి 8 నుండి 10 గ్రామాలలో సుమారు 49 రకాల విధులను నిర్వర్తిస్తూ తీవ్రమైన పనిభారాన్ని మోస్తున్నామని, ఇప్పటికైనా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ప్రతీ రైతు వేదికకు ఒక అటెండర్‌ను నియమించడంతోపాటు భారత వ్యవసాయ మండలి సూచనల మేరకు ప్రతి గ్రామానికి ఒక గ్రామ వ్యవసాయ సహాయకులను నియమించి తెలంగాణలో వ్యవసాయ శాఖను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం ముందడుగు వేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ క్రాప్ సర్వే ను కేంద్ర ప్రభుత్వ యొక్క మార్గదర్శకాలకు అనుగుణంగానే గ్రామస్థాయిలో లోకల్ యూత్ ద్వారా కానీ ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా గాని పంటల సర్వే చేపిస్తే వ్యవసాయ శాఖ తరపున సర్వేను 100% విజయవంతం మానిటర్ చేస్తామని ప్రభుత్వానికి హామీ ఇచ్చారు. వ్యవసాయ శాఖలో ఔట్సోర్సింగ్ ఏఈఓ లను ఉన్నతాధికారులు వేధించడం ఆపాలని ఉన్నతాధికారులను వేడుకున్నారు. డిజిటల్ క్రాప్ సర్వే విషయంలో వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులతో శాంతియుత వాతావరణంలో చర్చలు జరిపి, డిజిటల్ క్రాప్ సర్వేను తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా చేపట్టుటలో సహకరించాలని కోరారు.

## బీసీ సమాజ్ స్టేట్ జనరల్ సెక్రటరీగా మామిడి మాడ భాస్కర్

### - నియామక పత్రాన్ని అందజేసిన బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్య రావు



**మిడ్జిల్ మేజర్ న్యూస్:** బీసీ సమాజ్ హైదరబాద్ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్య రావు ఆద్వర్యంలో మిడ్జిల్ మండల కేంద్రానికి చెందిన మామిడమాడ భాస్కర్ బీసీ సమాజ్ స్టేట్ జనరల్ సెక్రెటరీగా నియామక పత్రాన్ని అందజేశారు. గతంలో తెలంగాణ ఉద్యమంలో మిడ్జిల్ మండల జేఏసీ కన్వీనర్‌గా చేసి తెలంగాణ ఉద్యమాన్ని నడిపారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ బహుజనుల తెలంగాణలో నష్టపోతున్నారని, బీసీల కొరకు ఉద్యమించడానికి మరో ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. కామారెడ్డి డిక్లరేషన్ 42 రిజర్వేషన్ తెలంగాణా రాష్ట్రంలో అమలు చేయాలని, తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణన వెట్టేనే చేసి జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు ఏకనమికల్ వికార సెక్షన్ రిజర్వేషన్ తీసివేయాలి,జీవో 29 రద్దు చేయాలి,బీసీ ఉద్యమం ముందుకు తీసుకెళ్లడానికి అన్నివేళల ముందు ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి ఎట్క వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు,టీచర్స్ నాయకులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలను మోసం చేస్తే ఊరుకునేది లేదు

### - రహదారిపై టిఆర్ఎస్ శ్రేణుల ధర్నా రాస్తారోకో



**దేవరకద్ర మేజర్ న్యూస్:** రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేలేదు. సబ్ కమిటీ, గైడ్ లైన్స్ అంటూ పెట్టుబడి సాయాన్ని ఎగ్గొడతామంటే రైతులు మిమ్మల్ని వదిలిపెట్టరు. అని. ఎద్దు ఏడ్చినా ఏవుసం, రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదంటారు. అని. దేవరకద్ర టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జెట్టి నరసింహారెడ్డి. మాజీ మార్కెట్ చైర్మన్ దొబ్బలి అంజనేయులు టిఆర్ఎస్ నాయకులు అన్నారు.అనంతరం. వారు మాట్లాడుతూ.అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్ కు వారి ఉసురు తప్పదని , రైతు భరోసాకు డబ్బులు లేకపోవటంతోనే సబ్ కమిటీ అంటూ డ్రామాలు స్టార్ట్ చేశారన్నారు. కేసీఆర్ పదివేలు ముష్టి వేస్తున్నాడు...మేము రూ. 15 వేలు ఇస్తామన్న సిఫాయి ఎక్కడ? పేదల ఇండ్లను, జీవితాలను పడకొట్టి రూ.లక్షా 50 వేల కోట్లతో మూసీ సుందరీకరణకు డబ్బులుంటాయా? మీరుచెప్పినట్లు రైతులకు ఎకరానికి రూ. 7500 ఇచ్చేందుకు పైసలు లేవా?పచ్చి అబద్దాలు, మోసాలతో రైతులను దగా చేశారన్నారు. నీ దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నారు.. రుణమాఫీ మోసం చాలదన్నట్లు.. ఇప్పుడు రైతు భరోసాలోనూ దగానే.. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందేనని లేదంటే ఎక్కడికక్కడ మీ ప్రజాప్రతినిధులను ప్రజలే నిలదీస్తారని అసమర్థ కాంగ్రెస్‌ను నిలదీశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జెట్టి నరసింహా రెడ్డి, మండల పార్టీ నాయకులు శ్రీకాంత్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు కొండారెడ్డి, పట్టణ అధ్యక్షులు మున్నూరు బాల్‌రాజ్, మాజీ సర్పంచ్‌లు శ్యామ్ సుందర్ రెడ్డి, వెంకటయ్య, భాస్కర్ రెడ్డి, నాయకులు అంబేద్కర్, పురేందర్ , కేంగూరి యాదయ్య, తిరుపతి రెడ్డి, రవితేజ, భార్గవ్, అజ్జు, కృష్ణ,రాజేశ్వర్ రెడ్డి, తిరుపతయ్య, బీసు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ రెడ్డి, మెకానిక్ అంజి, బాల్ రాజు, వెంకట్ రెడ్డి, జెట్టి రాజు, కటిక శేఖర్, మజర్, కొండల్, బాలు, వాసు, నాగరాజు, గిద్దె రాము, దేవరకద్ర మండలంలోని ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బంధు ఎగవేత పై బిఆర్ఎస్ధర్నా

## - రైతుల ఉసురు ఊరికే పోదు - బిఆర్ఎస్ నాయకులు

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా రైతు బంధు డబ్బులు వేయక పోవడాన్ని నిరసిస్తూ ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతు కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం చెబుతున్నారన్న కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసింది అని అన్నారు.వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టేసిందన్నారు. లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందన్నారు.ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించారు. మీ చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటేఊరుకునేలేదన్నారు.సబ్ కమిటీ, గైడ్ లైన్స్ అంటూ పెట్టుబడి సాయాన్ని ఎగ్గొడతామంటే రైతులు వీపు చింతపండు చేస్తారనీ హెచ్చరించారు. రైతు భరోసాకు డబ్బులు లేకపోవటంతోనే సబ్ కమిటీ అంటూ డ్రామాలు స్టార్ట్ చేశారన్నారు.పచ్చి అబద్దాలు, మోసాలతో రైతులను దగా చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నారనీ విమర్శించారు..రైతులతో చెలగాటమాడితే మాడి మసి అవక తప్పదనీ హెచ్చరించారు. రుణమాఫీ మోసం చేసినట్లు ఇప్పుడు రైతు భరోసా లోనూ దగానే అన్నారు. బిఆర్ఎస్ మాజీ ఎంపిపి బక్క నరసప్ప నాయకులు వెంకట్ రెడ్డి భీమయ్య గౌడ్ మధు సుధన్ రెడ్డి, తిరుపతి కిషన్ రావు

## రైతులకు రైతు భరోసా వెంటనే అందించాలి

### - భీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య

**కోయిలకొండ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వెంటనే రైతు భరోసా ఇచ్చి ఆదుకోవాలని భీ ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆదివారం భీ ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు మండల కేంద్రమైన కోయిలకొండ వివేకానంద చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా ఎగవేత పై మండల కేంద్రంలో భీ ఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా భీ ఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలానువెంటనే అమలు చేయాలి లేదంటే ఆందోళనలు చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి విజయ భాస్కర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు భీ0 రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,రాజా వర్ధన్రెడ్డి, యాదవ్ రవి, నారాయణ గౌడ్, వాసు రాథోడ్, మోహిన్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం లో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ రైతు బంధు గురించి ఆదివారం పెద్దయెత్తున ధర్నా చేపట్టి చిట్టెం నర్సిరెడ్డి చౌరస్తా లో నడి రోడ్డు పై బైఠాయించి రాస్తారోకో కార్యక్రమానికి విజయవంతం చేశారు ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేస్తూ రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అంటూ..ధర్నా కార్యక్రమన్ని ఉద్దేశించి బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం రైతులని విష్మరించి రాక్షస పాలన చేయడం జరుగుతుందని దసరా పండుగా లోపల వేస్తామని రైతు బంధు ఈరోజు మాట మర్చి ఖరీఫ్ పంటకు రైతు బందు లేదని..మాట తప్పడం జరిగింది. అసలు రైతు బందు వేస్తారో లేదు తెలియని అయోమయ పరిస్థితిలో రైతులున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి

### - బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాడెమోని నరసింహులు.

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ రాష్ట్రంలోఅన్ని మండల కేంద్రాలలో నిరసన,ధర్నాలు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఇచ్చిన పిలుపుమేరకు,నిన్న ఆదివారం నవాబుపేట్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాడేమోని నరసింహులు ఆధ్వర్యంలో నిరసన, ధర్నాను చేపట్టారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈసందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాడెమోని నరసింహులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ హామీలతో అయితే అధికారంలోకి వచ్చిందో ఆ హామీలన్నీ నెరవేర్చాలని,రైతులకు ఇచ్చే రైతు భరోసాను వెంటనే అమలు చేయాలని,రేషన్ కార్డుతో సంబంధం లేకుండా పంట రుణాలు తీసుకున్నటువంటి రైతుల అందరికీ రెండు లక్షల రుణమాఫీని చేయాలని లేని పక్షంలో ఆందోళనలు చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో తాజామాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ శ్రీనివాస్,నవాబుపేట్ మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్, సంతోష్ రెడ్డి,రుద్రారం కృష్ణయ్య గౌడ్,తాహెర్, సంజీవరెడ్డి, మెండే శ్రీను, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**కల్వకుర్తి మేజర్న్యూస్:** రైతులకు రైతు భరోసా 15వేలు వెంటనే చెల్లించాలని కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు ఆదివారం పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టుబడి సాయం కింద 5వేలు రూపాయలు రైతుల అకౌంట్లో జమ చేసి రైతుల కళ్ళల్లో ఆనందం చూసేవారన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడకా రెండు పంటలకు గాను ఒక్క రూపాయి పెట్టుబడి సాయం (రైతు భరోసా) వెయ్యలేదని మండిపడ్డారు, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ సంవత్సరానికి 15 వేల రూపాయలు












రైతుబంధు (రైతు భరోసా) ఇస్తామని చెప్పి మాట తప్పారని మండిపడ్డారు, రేవంత్ సర్కార్ రైతుబంధు ఇచ్చేవరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్, సీనియర్ నాయకులు పుల్లారెడ్డి, కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్య ప్రకాష్, వైస్ చైర్మన్ షాహిద్, బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కృష్ణారెడ్డి, డొక్క లింగం, దారమోని గణేష్, కిషోర్ , వాహెద్, మనోహర్ రెడ్డి, సైదులు, రాజు తదిరులు ఉన్నారు.

**అమరచింత, మేజర్ న్యూస్:** రైతుల సంక్షేమాన్ని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీ ఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం అమరచింత మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారిలో బిఆర్ఎస్ శ్రేణులు రాస్తారోకో నిర్వహిస్తూ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసించారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కల నరసింహులు గౌడ్ మాట్లాడుతూ ఎన్నికలలో రైతులకు రైతుబంధు, రైతు భరోసా లను మంజూరు చేస్తామని వాగ్దానం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల వివక్షత చూపేడుతూ రైతు భరోసాను విస్మరించారని ఆరోపించారు. రైతులకు వర్షాకాలంలో ఖరీఫ్ సీజన్లో ఇవ్వాల్సిన రైతు భరోసా నిధులను మంజూరు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి చిన్న బాలరాజు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఎస్ ఏ రాజు, కౌన్సిలర్ రాజ్ కుమార్, కోఆప్షన్ సభ్యులు శాన్వాస్ ఖాన్, నాయకులు గోపాల్ నాయక్, నాగరాజు, జగనాథం, షంషీర్, రవి, పురుషోత్తం పాల్గొన్నారు.

**గోపాలపేట మేజర్న్యూస్:** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తూ రైతులను మోసం చేసిందని రైతు భరోసా వేస్తానని వానకాలం అయిపోతున్న ఇవ్వలేదని టిఆర్ఎస్ నాయకులు నిరసన తెలియజేస్తూ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి రోడ్డు పైన ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అధికార దాహం కోసం రైతు భరోసా 15000 రూపాయలు ఇస్తానని మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన తర్వాత రైతుబలం పక్కన పెట్టిందని విమర్శించారు అనంతరం ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాలరాజు తిరుపతి యాదవ్ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ సభ్యులు మతిన్ నాయకులు కాశీనాథ్ మన్యం నాయక్ టౌన్ అధ్యక్షులు రాజేష్ గౌడ్ శరత్ బాబు వడ్డేమాన్ రవి గాజుల శ్రీనివాసులు దామోదర్ వెంకటయ్య ఎద్దుల గోపాల్ అమ్రూ నాయక్ టైలర్ వెంకటేష్ మంగలి రాజు లాలు ఆర్య కేశవులు భాస్కర్ రాములు ఈశ్వర్ రాందాస్ సురేందర్ బి నారాయణరావు రాంబాబు శ్రీనివాస్ రెడ్డి నాగరాజు రాంగోపాల్ రెడ్డి రామచంద్ర రావు చిన్న వెంకటయ్య గొల్ల నరసింహ గొల్ల రాజు కే రాజు బాబు సురేష్ నాయక్ కృష్ణారావు తదితరులున్నారు

## రైతులను నట్టేట ముంచిన రేవంత్ రెడ్డి తక్షణమే రైతు భరోసా ఇవ్వాలి

### – మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న, కురువ పల్లయ్య బీఆర్ఎస్వి జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్

**ఐజ మేజర్ న్యూస్ :** అలంపూర్ నియోజకవర్గ ఐజ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఐజ మున్సిపాలిటీలోని పెట్రోల్ బంక్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న సందర్భంగా పోలీసులు అడ్డుకోవడం జరిగింది. అక్కడే బేటాయించి నిరసన తెలుపుతూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేసి రైతులతో నిరసన తెలపారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులను నట్టేట ముంచిన సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే రైతు భరోసా విడుదల చేయాలి. ఆనాడు మ్యానిఫెస్టో లో రైతులను మభ్యపెట్టే మాటలు చెప్పి, ఈనాడు తెలంగాణ రాష్ట్ర రైతులను కన్నీళ్లు పెట్టించడం దుర్మార్గం. ఇవాళ సిగ్గు లేకుండా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మా దగ్గర డబ్బులు లేవు మేము ఇప్పుడు రైతు భరోసా ఇవ్వలేము, వచ్చే వానకాలం ఇస్తామని అనడం ఇది ఎంతవరకు సమంజసం. రైతులకు రుణమాఫీ రైతు భరోసా ఇచ్చేంతవరకు టిఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, పల్లయ్య లలోపాటు టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

**కోస్గి మేజర్ న్యూస్::** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన భరోసా హామీలను ఎగవేత పై బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో పట్నం నరేందర్ రెడ్డి ఆదేశాలతో స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఆదివారం కోస్గి శివాజీ చౌరస్తాలో నిరసన తెలుపుతూ రోడ్డుపై ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుకు కట్టుబడి రైతు బంధు,రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.తాండూరు–మహబూబ్ నగర్ ప్రధాన రహదారిపై సుమారు రెండు గంటలు రాస్తారోకో చెప్పట్టడంతో ట్రాఫిక్ స్తంభించి వాహన దారులకు ఇబ్బదులు తలెత్తాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శాసం రామకృష్ణ,చంద్రవంచ సాయిలు, వెంకట్ నర్సింలు, జనార్ధన్ రెడ్డి సాయప్ప, రాజశేఖర్ రెడ్డి, పోశప్ప,రుద్రప్ప, అనంతయ్య,బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ధన్వాడ మేజర్ న్యూస్ :** రైతులకు రైతుబంధు రద్దు చేసినట్లు శనివారం జరిగిన ప్రెస్మీట్లతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు డిక్లేర్ చేశారు దీనికి నిరసనగా కేటీఆర్ పిలుపు మేరకు ధన్వాడ మండల కేంద్రం నందు టిఆర్ఎస్ నాయకులు ధర్నా చేశారు. ఇట్టి కార్యక్రమం లో ధన్వాడ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, యువజన అధ్యక్షుడు సునీల్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గౌని శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ ఎంపిటిసి బాలరాజ్, దేవర మల్లయ్య గౌడ్, తాజోద్దీన్, గండి బాలరాజ్, వడ్ల బసంత్ పాల్గొన్నారు.

## పవిత్రమైంది గురుశిష్యుల బంధం



**కొత్తకోట మేజర్ న్యూస్ :** గతించే కాలంలో వయస్సుతో సంబంధంలేని ఎదిగే నిజమైన స్నేహానికి నిదర్శనమే ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనమని రిటైర్డ్ ప్రభుత్వ అధ్యాపకులు గోపాల్ రెడ్డి అన్నారు. కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పూర్వ విద్యార్థుల బృందం ఘనంగా నిర్వహించారు. ముందుగా గురువు అయిన గోపాల్ రెడ్డిని శిష్య బృందం శాలువతో ఘనంగా సత్కరించి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ పత్రికేయులు శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ 1976 -1977 బ్యాచ్ పూర్వ విద్యార్థులమైన మనము 47 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో మళ్లీ పరిచయం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. చాలావరకు విద్యార్థులు తెలిసి తెలియని వయసులో ఒకరిపై ఒకరికి గర్వం అహంకారం, అసూయలు శిష్యులకు ఉండకూడదని , వాటిని తెలుకొని గురువుపట్ల కృతజ్ఞతాభావం ఆధ్యాత్మిక విద్యావికాసంలో సాగే గురుశిష్యులు 'ఉత్తమలుగా ' మన పూర్వులు ముందే తెలిపినట్లుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్యాంసుందర్ రెడ్డి మురళీధర్ రెడ్డి వెంకటేష్ బాలస్వామి రెడ్డి పూర్వ విద్యార్థులు తదితరులు వున్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన ఎర్ర నాగళ్ళ సత్యమ్మ(51) మృతి చెందిన తో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద ఐదు వేల రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు అదేవిధంగా రామ్ నగర్ కాలనీకి చెందిన చిన్న బాలమశన్న(54) అకస్మాత్తుగా మృతిచెందనంతో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే మెగా రెడ్డి 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రెండు కుటుంబాలకు రూపాయలను పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న ఉపాధ్యక్షులు నాగ శేషు యాదవ్ వెంకటయ్య సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ చంద్రశేఖర్ మేస్త్రి బాలయ్య తెలుగు బాలయ్య రాములు శాంతయ్య శ్రీశైలం భాస్కర్ కొంకల వెంకటేష్ తదితరులున్నారు

## దంతనూరు మాజీ సర్పంచ్ శ్రావణికి మాతృవియోగం



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం దంతనూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శ్రావణి మాతృమూర్తి మిద్దె అక్కమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి దంతనూరు గ్రామానికి చేరుకొని భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్, చీర్ల శ్రీనివాసులు, చాందపాషా, ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి యువకుడు మృతి



**నర్వ మేజర్ న్యూస్:** మంతన్ గౌడ్ గ్రామానికి చెందిన పిల్లి మల్లేష్ తండ్రి మల్లప్ప వయసు 23 సంవత్సరాలు 12.10.2024 శనివారం రోజు గ్రామం నుండి మధ్యాహ్నం 2.30గంటల ప్రాంతంలో ఇంటి నుంచి బయటకి వెళ్ళినాడు తిరిగి ఇంటికి రానందున కుటుంబ సభ్యులైన వాళ్ళ అక్క జయమ్మ చుట్టుపక్కల గ్రామాలలో మరియు పొలాల్లో తిరిగిన ఎక్కడా ఆచూకీ లభించలేదు, అతను మతిస్థిమితం కరెక్ట్ గా లేదు, మరియు పిట్స్ వచ్చేది ఇతను ఇదేవిధంగా వెళ్లి వారానికి ఒకసారి ఇంటికి తిరిగి వచ్చేవాడు అదేవిధంగా వస్తాడు అని అనుకున్నారు కానీ తిరిగి రాలేదు, ఆదివారం నర్వ మండల పరిధిలోని రాయికోడు శివారులోని కొత్త చెరువు నందు శవం ను చుట్టు ప్రక్కల రైతులు చూసి పోలీస్ వారికీ సమాచారం తెలపగా, పోలీస్ వారు అతని కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా వచ్చి చూసి గుర్తుపట్టినారు, అయితే మృతుని అక్క అయినా జయమ్మ తన తమ్ముడుకి మతి స్థిమితం లేనందున, ఈత రాదు మరియు పిట్స్ వచ్చి నీటిలో పడటంతో నీటిలో మునిగి చనిపోయాడు అని జయమ్మ పిర్యాది ఇవ్వగా కేసు నమోదు చేయన్ననది అని ఎస్సై కురుమయ్య తెలిపారు.

# హామీల పేరుతో రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- వానకాలం సీజన్ దాటిన అమలుకాని రైతు భరోసా**

**- బిఆర్ఎస్ మహిళ పట్టణ అధ్యక్షురాలు బీమా ప్రసన్నలక్ష్మి బంగారయ్య**



**కొత్తకోట మేజర్ న్యూస్ :** తెలంగాణలో కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయ చేసుకునే రైతుల పరిస్థితులు అతలాకుతలం అయిపోయిందని బిఆర్ఎస్ మహిళ పట్టణ అధ్యక్షురాలు బీమా ప్రసన్నలక్ష్మి బంగారయ్య అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీలను ఉద్దేశించి కొత్తకోట బిఆర్ఎస్ మహిళా పట్టణ అధ్యక్షురాలు ప్రసన్నలక్ష్మీ బంగారయ్య మాట్లాడుతూ రైతులకు ప్రతి సీజన్ లో ఎకరాకు 7,500 చొప్పున ఏటా 15 వేలు రూపాయలు అందిస్తామని చెప్పి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ పార్టీ.. వానకాలం సీజన్ దాటి పోయినా ఇప్పటి వరకు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయకుండా అమలు చేయకుండా రైతులను మోసం చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోలేదని, కమిటీల పేరిట కాలయాపన చేస్తున్నరన్నారు. అంతేకాకుండా రైతు పంట రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు కాలేదని ఇంకా రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని మళ్లీ పడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన రైతు బంధు రైతులకు ఎంతో ఉపయోగపడిందని.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లో యాసంగికి రైతుబంధు పథకాన్నే మొక్కుబడిగా అమలు చేసి వానకాలం పంటకు ఇవ్వలేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా వెంటనే అమలు చేయాలని, పూర్తి స్థాయిలో పంట రుణమాఫీ చేయాలని, అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## లింగాలలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా



**లింగాల, మేజర్ న్యూస్:**రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేయడం తగదని బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ అధ్యక్షులు రానోజీ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు రైతు ధర్నాలో భాగంగా బిఆర్ఎస్ శ్రేణులు లింగాలలో ర్యాలీ నిర్వహించి ప్రధాన కూడలిలో ధర్నా కార్యక్రమా న్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణ మాఫీ వర్తింప చేయాలని అదేవిధంగా రైతు భరోసా సాయం చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం షరతులు విధించడం సరికాదని 31 వేల కోట్ల రుణమాఫీకి అవసరం ఉందని కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించి కేవలం 17 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేసిందని విమర్శించారు.ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతుభరోస సాయం కోసం రైతుల ఎదురుచూస్తున్నారని, గత్యంతరం లేక పెట్టుబడి కోసం రైతులు అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొందని వాపోయారు. అన్నదాతలో నిరాశ నెలకొందని విమర్శించారు. వర్షాకాలం రైతు భరోసాను ఎగ్గొట్టాలని ప్రభుత్వం చూస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ సర్కార్ వర్షాకాల రైతు భరోసా రైతుల ఖాతాల్లో జమ చేయక పోవడంతో రైతాంగం తీవ్ర నష్టాల్లో ఉందని ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమ చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతాంగానికి తీవ్ర అన్యాయం జరుగుతున్నదని వాపోయారు. బిఆర్ఎస్ పార్టీ రైతుల అండగా నిలిచి వారి పక్షాన నిలిచి పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల మాజీ సర్పంచ్ కొనేటి తిరుపతయ్య, దారారం శ్రీను, పోల శ్రీను,చిన్న, నాగరాజు, నాగయ్య, నల్లగొండ ప్రణయ్, అజీమ్, రాజు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసానిధులను విడుదల చేయాలని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తా రోకో నిరసన




**తెలకపల్లి మేజర్ న్యూస్ :** వానాకాలం రైతు భరోసానిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆదేశంపై ఆదివారం మండల బిఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో రాస్తారోకో, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీలు ఇచ్చి రైతులను, ప్రజలను మభ్యపెట్టి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను నెరవేర్చకపోవడం విడ్డూరమని, ఆరకాలం కష్టించి పనిచేసిన రైతులకు రైతు భరోసా ఇవ్వకపోవడం దారుణమని విమర్శించారు. మండల పురుగులగుండా ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను ఊరేగింపు నిర్వహించి అనంతరం నెహ్రూ చౌరస్తాలో దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోట్ల శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీలు ఆర్ రమేష్ లక్ష్మమ్మ, మాజీ సర్పంచులు వెంకటరెడ్డి, శైలజ భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు, శృతి విష్ణు, సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ ఎంపిటిసిలు, మండల పార్టీ పార్టీ నాయకులు కే లక్ష్మారెడ్డి, సుందర్ రెడ్డి, మాధవ రెడ్డి, ఆర్ కృష్ణయ్య పర్వతాలు, బాలు, సృజన, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు భరోసా రుణమాఫీ ఎగవేతపై రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం



**రేవల్లి మేజర్ న్యూస్ :** ఈ సంవత్సరం రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా అధికారం రేవల్లి మండల కేంద్రంలో బిఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన చేయడం జరిగింది. ఈసందర్భంగా బిఆర్ యస్ జిల్లా నాయకులు దోడ్ల రాములు,మాజీ యంపిపీ సేనాపతి,మండల మాజీ సర్పంచ్లు సంఘం అధ్యక్షుడు శివరాం రెడ్డి, కార్యదర్శి రమేష్ యాదవ్, లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అమలు కాని హామీలు ఇచ్చి ఎన్నికలలో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత ప్రజలను మోసం చేశారు అని విమర్శిస్తున్నారు. ఎకరానికి రూ. 15 వేల రైతు భరోసా ఇప్పుడు అప్పుడు ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ తీరును ఎండగదాతమని, రైతు రుణమాఫీ కోసం డిసెంబర్ లో రుణాలు తెచ్చుకోండి, జనవరిలో మాఫీ ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పటికీ 10 నెలలు అయినా రైతులకు ఇవ్వక బ్యాంకుల చుట్టూ చెప్పులురిగేలా తిరుగుతున్నారని విమర్శించారు. అనువు కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఒడలో ఉన్నత సేపు ఒడ మల్లన్న అని గడ్డకి ఎక్కినాకు బోడి మల్లన్న అన చందాగా వ్యవహరిస్తున్నారు అని విమర్శిస్తున్నారు. ఈకార్యక్రమంలో మాజీ యంపిటీసిలు కురుమతి రెడ్డి శ్రీశైలం మాజీ సర్పంచ్లు సునీల్, జగదీష్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఖాజా, మైనారిటీ నాయకులు అబ్దుల్ మహమూద్, మండల బిఆర్ఎస్ నాయకులు సురేందర్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు అర్జున్ రావు, దవడ రాములు, కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కాల కురుమయ్య, చిన్న భీమయ్య, బోడ రాములు, లింగస్వామి, రాజ వర్ధన్ రెడ్డి,

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- దిగజారుడు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడానికి ప్రభుత్వ పన్నాగం**



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** ఈరోజు మండల కేంద్రంలో రైతులకు రుణమాఫీ చేస్తానని ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పైన నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది 40 శాతం మాత్రమే రుణమాఫీ చేసి మొత్తం రుణమాఫీ చేశామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని అమ్రాబాద్ మండల శాఖ బి ఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ సింగిల్ విండో డైరెక్టర్ రాజారాం గౌడ్ మాట్లాడుతూ రైతులను మోసం చేసిన ఈ ప్రభుత్వానికి ప్రజలు అతి త్వరలో గుణపాఠం చెప్తారని ఆయన చెప్పడం జరిగింది సకాలంలో రైతులకు రైతు భరోసా సంవత్సరానికి ?7500 ఒక ఎకరానికి ఇస్తానని ఇంతవరకు రైతుల అకౌంట్లో జమచేయని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రైతుల పైన ఏమైనా చిత్తశుద్ధి ఉంటే రైతులను ఆదుకోవాలని ఆయన చెప్పడం జరిగింది. ఆ ఆలోచన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదు ఇకనైనా రేవంత్ రెడ్డి మీరు రైతులకు ఏది జహామీ ఇచ్చారు దాని నెరవేర్చుకోవాలని రైతులు ఇప్పటికే పంటలు చేతికి రాక నానా ఇబ్బందులు పడుతున్నారు తక్షణమే రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ నాయకులు పంబలి మల్లేష్ నాసర్ రామకృష్ణ పాల్గొన్నారు

## సీఎం దిష్టిబొమ్మ దహనం



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** ఈ ఖరీఫ్ సీజన్‌కు రైతు భరోసా పోయినట్లే అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలను నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జడ్చర్ల నియోజకవర్గం కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఆదివారం దహనం చేశారు. రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మాజీ మంత్రి, మహబూబ్ నగర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు జడ్చర్ల అంబేద్కర్ కూడల్లో టిఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టారు. రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ రైతు భరోసాకు డబ్బులు లేకపోవటంతోనే సబ్‌కమిటీ అంటూ డ్రామాలు స్టార్ట్ చేశారని అన్నారు. పేదల కడుపు కొట్టి రూ. లక్షా50వేల కోట్లతో మూసీ సుందరీకరణ చేస్తూ రైతులను ఆగం చేయడం తగదని అన్నారు. ఎకరానికి రూ.15000 రైతు భరోసా ఇచ్చేవరకు బిఆర్ఎస్ పార్టీ తరఫున పోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కోడుగల్ యాదయ్య, హనుమ గళ్ళ నరసింహులు, ప్రణిల్ చందర్, ఇమ్ము, బుక్క మహేష్, రఘుపతి రెడ్డి పిట్టల మురళి, హఫీజ్ ఉర్ రెహమాన్, బాలు, మహ్మద్, పాల్గొన్నారు.

## ప్రజలకు పెనుబారంగా మారనున్న మున్సిపాలిటీ చెత్త పన్ను

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మున్సిపాలిటీలో చెత్త పన్ను ప్రజలకు పెను భారంగా మారనుందని ఇటీవల పట్టణంలో ఇంటి నుంచి సేకరించనున్న చెత్తను ప్రతిఇంటికి 60 రూపాయలు చెల్లించాలని, మున్సిపాలిటీ అధికారులు ఆదేశాలు జారీ చేశారు దీంతో చెత్త పన్ను వేయడం ఏమిటని పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో ప్రజలకు కనీస వసతులు కల్పించకుండా ప్రజలపై చెత్త పన్ను అంటూ కొత్తగా పన్నులు వేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రజలపై మున్సిపాలిటీ వాళ్లు విధించే చెత్త పై పనులను వెంటనే ఎత్తివేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు

## హర్యానా గవర్నర్‌ను కలిసిన బిజెపి నాయకులు



**నారాయణపేట ప్రతినిధి మేజర్ న్యూస్** హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ ను ఆదివారం బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ మర్యాద పూర్వకంగా చండిఘడ్ రాజ్ భవన్ లో కలిశారు. ఈ సందర్భంగా యోగ క్షేమాలు పంచుకున్నారు.

## నేడు కోస్గి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమము ఉంటుందని మండల పార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి ఆదివారం ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 11:30 నిమిషాలకు కోస్గిమార్కెట్ యార్డ్ ఆవరణలో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఉంటుంది కావున కాంగ్రెస్ నాయకులు హాజరు కాగలరని మనవి చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షులు బెజ్జురాములు, పట్టణ అధ్యక్షులు తుడుం శ్రీనివాస్, మున్సిపల్ యువజన అధ్యక్షులు టెంటు నర్సింలు, మున్సిపల్ మైనార్టీ అధ్యక్షులు ఇజాజ, మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బర్రె వెంకటయ్యలు వున్నారు.

## అంతరాష్ట్ర రహదారి పక్కనే గ్రామ పంచాయతీ డంపింగ్ యార్డ్

### - చూసి చూడనట్టు వదిలేస్తున్న అధికారులు





**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ టౌన్‌లో స్థానికంగా గ్రామంలో సేకరించిన తడి ,పొడి చెత్తను జడ్చర్ల -కల్వకుర్తి ప్రధాన రహదారి (167)పక్కనే డంపింగ్ చేస్తున్నారు. దీనివలన దుర్వాసన వస్తుంది. అలాగే డంపింగ్ చేసిన చెత్తను కుక్కలు రోడ్డు పైకి తీసుకొచ్చి వదిలేస్తున్నాయి. దీనివల్ల రహదారి పైన వెళ్ళేటువంటి వాహనదారులకి ఇబ్బంది కలుగుతుంది. కావున గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్ మరొక ప్రాంతానికి తరలించాలని స్థానికులు కోరుతున్నారు.

## యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణ పనులను రానున్న విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేయాలి

### - నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు మెరుగైన ఉచిత ఉన్నత విద్య అందించడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ మండలంలోని తూడుకుర్తి గ్రామ శివారులోని సర్వేనెంబర్ 816 లో 25 ఎకరాల్లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ పనులను శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డిసిసిబి ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డిలతో కలిసి పనులను పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి పరిశీలించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలకు జరుగుతున్న నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్య, వ్యవసాయరంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ అన్ని కులాల విద్యార్థులు ఒకే దగ్గర చదువుకోవడానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సుమారు 4వేల మంది విద్యార్థులు చదువుకునేలా వసతి గృహంతోపాటు పాఠశాల నిర్మాణం పనులను నాణ్యతతో కూడిన నిర్మాణ పనులను రానున్న విద్యా సంవత్సరం వరకు పూర్తి చేయాలన్నారు. విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దేందుకు పాఠశాలలోనే పునాది పడుతుందన్నారు. పేదవిద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు 25 ఎకరాల స్థలంలో 125 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనం రాష్ట్రంలోనే ఆదర్శ భవనంగా తీర్చిదిద్దాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం వరకు భవన నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ నియోజకవర్గం విద్యార్థులకు నాణ్యమైన విద్యా, మెరుగైన వసతులు అందించేందుకు తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నిర్మాణ పనుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పలుగురు అధికారులు పాల్గొన్నారు.

## పియులో క్రాస్ కంట్రీ బాస్కెట్బాల్ క్రికెట్ జట్ల ఎంపికలు

**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు విశ్వవిద్యాలయంలో బాస్కెట్బాల్ పురుషుల జట్లు ,క్రికెట్ క్రాస్ కంట్రీ స్త్రీ పురుషుల జట్ల ఎంపికలు నిర్వహిస్తామని యూనివర్శిటీ పిడి డాక్టర్ వై. శ్రీనివాసులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సౌత్ జోన్ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ టోర్నమెంట్ కు సంబంధించి 23 న బాస్కెట్బాల్ పురుషుల విభాగంలో ,25న క్రికెట్ స్త్రీలు విభాగంలో అదేవిధంగా క్రాస్ కంట్రీ స్త్రీ, పురుషుల విభాగంలో నిర్వహిస్తామని తెలిపారు. క్రీడలలో పాల్గొనే క్రీడాకారులు వయస్సు 17 నుంచి 25 సంవత్సరాలు మధ్యలో ఉండి ,ప్రస్తుతం చదువుతున్న పాఠశాల, కళాశాల బోనఫైడ్ మరియు పదవ తరగతి మెమొలతో హాజరు కావాలని తెలిపారు. ఎంపికైన జట్లు క్రీస్ట్ యూనివర్సిటీ బెంగుళూరు, మంగళూరు యూనివర్సిటీ కర్ణాటక మరియు క్రికెట్ యూనివర్సిటీ ఆఫ్ మైసూరులో నిర్వహించే సౌత్ ఇండియా గవర్నమెంట్ లో పాల్గొంటాయని తెలిపారు.

## రైతు భరోసా ఎగవేతపై బిఆర్ఎస్ పార్టీ నాయకుల నిరసన

### - దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధతను ఎండగట్టడమే మా ప్రథమ లక్ష్యం



**నర్వ మేజర్ న్యూస్:** రైతు భరోసా పథకం ఎగవేత కుట్రలో భాగంగా రైతన్నలకు మద్దతుగా బి.ఆర్.ఎస్ పార్టీవర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు, మాజీ శాసనసభ్యులు రామ్మోహన్‌రెడ్డి ఆదేశాలమేరకు, మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి అధ్యక్షతన తన నర్వ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలిలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైతుల పక్షాన అవలంబిస్తున్న ధోరణికి వ్యతిరేకంగా నేడు నర్వ మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు నర్వ మండల రైతుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. మండలపరిధిలో బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్యనాయకులు రైతులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం గత పది నెలల నుండి వారు చేస్తున్న పనులను మరియు రైతులకు రుణమాఫీ మరియు రైతు భరోసా ఎకరానికి 7500,ఆడపడుచులకు నెలకు 2500, వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు,చేనేత కార్మికులకు, గీతన్నలకు 4000,డయాలసిస్ పేషెంట్లకు,ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు, ఇలా ఎన్నో హామీలుఎన్నికలో ఇచ్చిన మాటలను తుంగలో తొక్కి ఎలాంటి ఆసరా పెన్షన్లు ఈయలేని దుస్థితి ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని అన్నారు. అదేవిధంగా రైతు రుణమాఫీ మేము గెలిచిన తక్షణమే మీకు రెండు లక్షలు ఏకకాలంలో చేస్తామని చెప్పి రైతులను మోసం చేసి మభ్యపెట్టి గద్దెనెక్కిన ప్రభుత్వాన్ని నిలదీయడమే మా ప్రధాన లక్ష్యం అని తెలియజేశారు. పిఏసిఎస్ ఛైర్మన్ ఎల్ శ్రీనివాస్ రెడ్డి మరియు మండల అధ్యక్షులు వి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతు భరోస పై ఆశలు పెట్టుకున్నానికి రాష్ట్ర ప్రభుత్వం మొండిచేయి చూపింది అని అన్నారు. ఆరుకాలం కష్టపడుతున్న రైతన్నకు నేటికీ రైతు భరోసా ఇవ్వలేకపోవడం అత్యంత దుర్మార్గ మైన విషయం ఇంకొకటి లేదని వాపోయారు. 6 గ్యారంటీలు వంద రోజులు అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులను జమ చేయాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ముమ్మాలి లక్ష్మన్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గుడిసె వెంకటయ్య మాదిగ, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమత నాలెడ్జ్ సెంటర్ ప్రారంభం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మార్చాల గ్రామంలో సమతా నాలెడ్జ్ సెంటర్‌ను ఆదివారం డిఆర్డిఓ రిటైర్డ్ సైంటిస్టులు గుడిసె రాజేశ్వరరావు, సాయిబాబు ప్రారంభించారు. నిరుపేద విద్యార్థులకు కంప్యూటర్ నెట్ సౌకర్యలతో పాటు యువకులకు పోటీ పరీక్షలకు కావాల్సిన పుస్తకాలను మార్చాల గ్రామంలో ఏర్పాటు చేయడంపై మన కోసం కిషోర్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం కన్వీనర్ వినయ్ కుమార్, డిఆర్డిఓ మాజీ సైంటిస్ట్ సాయిబాబు,మాజీ సర్పంచ్ వట్టేపు కృష్ణయ్య, రిటైర్డ్ హెచ్ఎం రామకృష్ణారెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, సందీప్ కుమార్, టి లక్ష్మారెడ్డి, శ్రీశైలం యాదవ్,కంకల రామకృష్ణ, ఖాజా పాషా, ఆంజనేయులు అంజారెడ్డి, జమాలుద్దీన్, శ్రీశైలం ,రాములు, తిరుపతి తదితరులు ఉన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456,
9440126456